RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 134 | ఏప్రిల్ 19, 2025 | వెల : రూ.3-00



మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన

4లో..





## ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్ నిర్మిద్దాం..

### జపాన్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం జపాన్ పర్యటనలో సందర్భంగా తెలంగాణకు పెట్టుబడులతో రావాలని పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు ముందుకు రావాలని కోరారు. చైనా ప్లస్ వన్ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా–జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ అధికారిక బృందం రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనేక అవకాశాలను సమగ్రంగా వివరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.”భారతదేశంలోనే అతిపిన్న రాష్ట్రమైన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతూ మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నది అన్నారు. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం' అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తున్నది,” అని ఉద్ఘాటించారు. టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజల సౌమ్యత, మర్యాద, క్రమశిక్షణ నన్ను ఎంతగానో ఆకర్షించాయి తెలిపారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి మేము చాలా నేర్చుకున్నామని పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో నిధులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, స్థిరమైన విధానాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం,” అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జపాన్‌లోని భారత రాయబారి సిబి జార్జ్ మాట్లాడుతూ, భారత్–జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాలను వివరించారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ, తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నట్టు చెప్పారు. ఇదే వేదికపై తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ 'ఫ్యూచర్ సిటీ', మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ప్రచార వీడియోలను ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో అనంతరం, తెలంగాణ ప్రతినిధి బృందం జపాన్‌లోని పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించింది, భవిష్యత్ సహకార అవకాశాలను చర్చించింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన 150 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



## మంచి పీఆర్సీ ఇప్పించే బాధ్యత నాదే..

■ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి

**వేదన్యూస్, కామారెడ్డి**

ఉపాధ్యాయ, ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇప్పించే బాధ్యత నాదేనని ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలో పీఆర్‌టీయూ టీఎస్ కార్యవర్గ సమావేశానికి హాజరైన శ్రీపాల్ రెడ్డిపై వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కుషాల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘం తల్లి కన్నా గొప్పది సంఘంను మరవకూడదు అని సూచించారు. అనేక సమస్యలు సాధించినది పీఆర్‌టీయూ టీఎస్ అని చెప్పారు. సంఘం నిర్మాణంలో క్రమశిక్షణ అవసరం. అందరం సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇప్పిస్తామని తెలిపారు. అంతర్ జిల్లా బార్య భర్తల బదిలీలను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు. హెల్త్ కార్డులు ఉపాధ్యాయులకు రాబోయే రెండు మూడు నెలల్లో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్, బదిలీలు ఉండే అవకాశం ఉందని ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు ఇంగ్లీష్‌లోనే మాట్లాడాలని, ఇంగ్లీష్‌లో మంచి విద్య బోధనను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠశా లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని తెలియజేశారు. అంతకు ముందు ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బిస్మిల్లా మస్జిద్ నుండి ముస్లిం సమాజ ఆధ్వర్యంలో వాక్ఫ్ బోర్డ్‌కు వ్యతిరేకంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన వక్ఫ్ ప్రొటెక్షన్ బిల్ – 2025కు వ్యతిరే కంగా తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, యువత ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఈ బిల్లులో ఉన్న కొన్ని నిబంధనలు ముస్లిం సమాజ హక్కులను తీవ్రంగా హరిం చేవిగా ఉన్నాయని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఉన్న ప్రస్తుత విధానాలను మార్చి, ముస్లిమే తరులను వక్ఫ్ బోర్డుల్లో చేర్చే ప్రతిపాదన మాతో పాటు మొత్తం ముస్లిం సమాజ అభిమతానికి వ్యతిరేకంగా ఉంది అని అన్నారు. మతపరమైన ఆస్తులపై ముస్లిం సమాజకు మాత్రమే పరిపాల నాధికారం ఉండాలని వారు డిమాండ్ చేశారు. ముస్లింల సెంటిమెంట్స్‌ను గౌరవించకుండా తీసు కున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మతసా మరస్యాన్ని దెబ్బతీసేలా ఉందని వారు హెచ్చరిం చారు. ఆయా సంఘాల ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకుంటూ, “మా అభిప్రాయాలను గౌరవించి వక్ఫ్ ప్రొటెక్షన్ బిల్ 2025ను వెంటనే వెనక్కు తీసుకోవాలి” అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతుకు ఆపద రానివ్వం

■ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**వేద న్యూస్, నెక్కొండ :**



నెక్కొండ మండలం, గోట్ల కొండ గ్రామంలో గాయత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగ్లో కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరి తగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.

ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి తమ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ రాజ్ కుమార్, ఏవో నాగరాజు, ఏపీఎం శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ లు కునుసోత్ నైజాం, రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమరయ్య, మాజీ సర్పంచ్ పార్వతి శంకర్, మాజీ ఎంపిటిసి సరోజ, శంకర్, ఇదునూరి సాయి కృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, గాయత్రి గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు ధరావత్ సునీత, కార్యదర్శి రారోజు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ మొనపై ఏసు శిలువ ప్రతిమ

**వేద న్యూస్, కోదాడ ప్రతినిధి:**



కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్ చారి శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పెన్సిల్ మొనపై ఏసు శిలువ ప్రతిమను ఆవిష్కరించి తన కళాత్మకతను చాటుకున్నాడు. నరేష్ చారి గతంలో పప్పు గింజలు,బియ్యపు గింజ లు, చాక్‌పీస్,పెన్సిల్ మొనల లాంటి సూక్ష్మ వస్తువులపై అనేక అద్భుత కళాఖం డాలు,సినీ నటుల స్వాతంత్ర్య సమర యోధుల ప్రతిమలు చెక్కి పలువురి మన్ననలను పొందాడు.ప్రభుత్వం ప్రోత్సహిస్తే సూక్ష్మకళలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకవస్తానని నరేష్‌చారి అన్నారు.

## జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

■ డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిమాండ్

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ శరీర అవయవ దాన అసోసియేషన్ సలహాదారుడు, డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేశాయిపేట శివారులోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ సందర్శించి జర్నలిస్టుల దీక్షలకు సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో నిరుపేద జర్నలిస్టులే అధికంగా ఉన్నారని వారికోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను తక్షణమే పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నారని అలాంటి జర్నలిస్టుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం విస్మరించడం తగదని ఆయన పేర్కొన్నారు. పాలకులు ఇప్పటికైనా బేసజాలకు పోకుండా నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



వేద న్యూస్

శనివారం ఏప్రిల్ 19, 2025

## కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయి..!

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ మీ పిల్లల భవిష్యత్ మాదేనని మాయమాట లతో,రంగురంగుల బ్రోచర్లతో అబద్ధపు వాగ్దానాలతో తల్లిదండ్రు లను,విద్యార్థులను మోసం చేస్తున్నాయని వీటిపై రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ కరువైందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క బలహీనతలను ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పోటీపడి మోసం చేస్తున్నాయని అన్నారు. దీనికి తోడు పీఆర్వోలు తల్లిదండ్రుల అడ్రస్సులను ఫోన్ నెంబర్లను తీసుకొని వాళ్లకు ఫోన్ చేస్తూ ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే మీ పిల్లలకు ఫీజులో రాయితీ ఉంటుందని లేకపోతే లక్షలకు లక్ష రూపాయలు కట్టాల్సి వస్తుందని చెప్తున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా విద్య పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి సిద్ధమయ్యారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

### - ఎస్పీ కె. నరసింహ

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

వ్యాపారాలు నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని కోరారు. నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని తెలిపారు. సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉందన్నారు, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే పిడి యాక్ట్ తప్పదన్నారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలని అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం



ఉన్నవారి పై నిఘా ఉంచాలని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మద్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని , ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## ఆకాల వర్షాలతో అన్నదాతల అరిగోస..!

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణలో అన్నదాతలపై వరుసగా ప్రకృతి కన్నెర్ర చేసి కంటనీరు పెట్టిస్తోంది. మొన్నటి వరకు వరి పంటకు నీరందక భూగర్భజలాలు అడుగంటిపోవడంతో చేతికొచ్చిన పంట పశువుల మేతగా మారింది. ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా లభించిన ప్రాంతాల్లో పంట కోసే ముందు అకాల వర్షాలు,ఈదురు గాలులతో ధాన్యం పూర్తిగా నేలపాలైంది. దీంతో అన్నదాతల బతుకు అతలాకుతలంగా మారింది. ఆరుగాలం కష్టించి పనిచేస్తే ప్రకృతి విపత్తులతో వ్యవసాయం కుదేలవుతోంది. ఇన్ని ఇబ్బందుల మధ్య పంట సాగు చేయాలంటే భయపడే రోజులు వచ్చాయి. గ్రామాల్లో వ్యవసాయం చేయడం కంటే పట్టణాలకు వలస వెళ్లి పనిచేసుకోవడం ఉత్తమమనే భావనలో అన్నదాతలు ఉన్నారు. నెల రోజుల కింద భూగర్భ జలాలు అడుగంటి రాష్ట్ర వ్యాప్తంగా 2.50లక్షల ఎకరాల్లో వరి పంట ఎండిపోగా,ప్రస్తుతం ఆకాల వర్షాలకు15,600 ఎకరాల్లో చేతికి వచ్చిన పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. వరి,మొక్కజొన్న పంటల్లో ఎక్కువ నష్టం వాటిల్లుతున్నది అంటున్నారు.



- చేతికొచ్చిన పంట నేలపాలు

## జగన్నాధపురంలో 'బడి బరాక్ కార్యక్రమం

**వేద న్యూస్, కోదాడ ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మునగాల మండలం జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాలు శుక్రవారం 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ఉపాధ్యాయుడు భారత్ బాబు గ్రామస్తులకు వివరించాడు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని పిల్లను తమపటశాలలో చేర్పించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సతీష్ కుమార్,ఉపాధ్యాయులు లక్ష్మీ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా

**వేద న్యూస్, శాయంపేట:**




కళ్యాణలక్ష్మి పథకం పేద ఇంటి అమ్మాయిలకు ఆర్థిక భరోసా ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. శాయంపేట మండలంలోని రైతు వేదికలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు యాభై రెండు మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు (యాభై రెండు లక్షల ఆరవై వేల మూడు వందల రూపాయలు) కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా పేద కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కలవాల సత్యనారాయణ, ఎంపీడీవో పని చంద్ర, ఆర్ ఐ డి రమేష్, మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, నాయకులు చల్ల చక్రపాణి, చిందం రవి, మార్కండేయ, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

## సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**వేద న్యూస్, కాజీపేట :**




రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 18న నిరసనలకు చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ, సామాజిక, ప్రజా సంఘాలు పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి, శ్రీరామ నవమి నాడు గుడిలోకి వచ్చిన మహిళల ను గెంటివేసి అవమానపరిచి, ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులబెట్టిన వీడీసీ కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హన్మకొండ జిల్లా కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్య డిమాండ్ చేశారు. కాజీ పేట మండలం సోమిడి గ్రామ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమ ంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ జాక్రాన్ పల్లిలో రజకులపై సాంఘిక బహిష్కరణ చేసిన వీడిసి కమిటీపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వివిధ వృత్తులు చేస్తున్న కుర్మ, యాదవులు, ముదిరాజ్, బెస్త, వడ్డెర, నాయి బ్రాహ్మణ, నేత, దళితులు తదితరులను సాంఘిక బహిష్కరణ చేస్తున్న వీడీసీ కమిటీలను శాశ్వతంగా లేకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 18 న నిరసనలు తెలుపాలని రాష్ట్ర ప్రజా సంఘాల పిలుపు మేరకు ఈ రోజు నిరసన తెలుపుతున్నాం అని అన్నారు. రాష్ట్రంలో వివిధ వృత్తిదారులు, సామాజిక సంఘాలు కుల సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేస్తున్నారని, గీత వృతి పై దాడి చేసిన వారిని, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, గీత వృత్తినీ కాపాడాలని ప్రభుత్వాని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షుడు కుర్ర రవి గౌడ్, గద్దెరాజు గౌడ్, బుర్ర నాగరాజు, బండి కరుణాకర్ గౌడ్, బుర్ర రఘు వరన్ గౌడ్, బోలికొండ రాజు గౌడ్, నాగపురి బ్రహ్మా గౌడ్, నాగపురి రాజు గౌడ్, బొల్లేపలి కొమరయ్యా గౌడ్, దొణికెల కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ లో మెట్రోను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా టోక్యోలో మెట్రోను అధికార బృందం సందర్శించింది. ఈ పర్యటనలో భాగంగా తొమ్మిది లైన్లతో సమర్థవంతంగా నిర్వహించబడుతున్న టోక్యో మెట్రో అత్యాధునిక కార్యాచరణ సామర్థ్యం, అధునాతన సాంకేతికతల వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. స్థానిక ప్రయాణికులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ ఎం ఆర్ ఎల్) రెండవ దశ విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే క్రమంలో ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అధ్యయనం చేసే క్రమంలో ముఖ్యమంత్రి బృందం టోక్యో మెట్రోను సందర్శించింది.




## సీఎంకు ధన్యవాదాలు

### - వినోద్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలి - పద్మశాలి సొసైటీ, పోపా నాయకులు

**వేద న్యూస్, కరీంనగర్:**

విద్యావేత్త, జెంటిల్‌మెన్ అయిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకోవాలని సీఎంను పద్మశాలి సొసైటీ, పోపా నాయకులు కోరారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిధులు మంజూరు చేసిన రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు అఖిల భారత పద్మశాలి సొసైటీ హైదరాబాద్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది కొలిపాక తులసిదాస్, పోపా పద్మశాలి సొసైటీ హైదరాబాద్ కార్యదర్శి ప్రవీణ్, అఖిల భారతపద్మశాలి సొసైటీ విద్యావంతుల వేదిక కార్యదర్శి బోడుప్పల్ మేడ్చల్ జిల్లా అంజయ్య, పోపా పద్మశాలి సొసైటీ ఫిర్జాదిగూడ కార్యదర్శి కిరణ్, ప్రదీప్.. శుక్రవారం ఓ ప్రకటన రిలీజ్ చేశారు. శృంగేరి శంకర మఠం పిఠాధిపతి సూచనల మేరకు వేములవాడ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విశేష కృషి చేశారని వెల్లడించారు. ఆలయంలో అభివృద్ధి పనులను రూ. 550 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. వేములవాడలో రెండున్నర ఎకరాల్లో రూ.35 కోట్లతో సత్రం నిర్మాణంపై ఫోకస్ పెట్టిన సీఎంకు కృతజ్ఞతలు ప్రత్యేకంగా తెలిపారు.



## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి


**వేద న్యూస్, మడికొండ :**



మడికొండ సమీపంలోని ఓఆర్ఆర్ పై ఎల్కుర్తి క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని మడికొండ పోలీసులు తెలిపారు. ఇతడిని పరిశీలించగా చామంచాయ రంగు కలిగి తెలుపు రంగు ఫుల్ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, గడ్డం మీసాలు తల వెంట్రుకలు తెలుపు, నలుపు రంగులో ఒంటినిండా తీవ్ర గాయాలతో రక్తస్రావం అయి ఉన్నాడని తెలిపారు. ఈ వ్యక్తి మృత దేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచామని తెలిపారు. ఎవరైనా గుర్తుపట్టినచో మడికొండ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## ఎంఎంటీఎస్ అత్యాచార

# ఘటనలో బిగ్ ట్విస్ట్



**వేద న్యూస్,హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఎంఎంటీఎస్ రైలులో అత్యాచార ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. మార్చి 22 న ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారం జరిగిదంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే యువతి పోలీసులు తప్పుదోవ పట్టించినట్లు బయటపడింది. అసలు ఆమెపై అత్యాచారమే జరగలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో ఈకేసును పోలీసులు మూసివేశారు. అయితే అసలు ఏం జరిగిందో తెలిసి పోలీసులు కూడా షాక్ అయ్యారు. ఇంతకీ పోలీసులను యువతి ఎలా తప్పుదోవ పట్టించింది.. అసలేం జరిగిందో వివరాల్లోకి వెళ్తే ఇప్పటి యువతకు రీల్స్ పిచ్చి అధికం. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు రీల్స్ కోసం తెగ ఆరాటపడుతుంటారు. ఒక్కో సారి రీల్స్ చేస్తూ ప్రాణాలను కూడా రిస్క్‌లో పెట్టేస్తారు. ఆ కోవకు చెందిందే ఈ యువతి కూడా సదరు యువతి ఎంఎంటీఎస్ రైళ్లో రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. అయితే రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి కిందపడింది యువతి. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇంట్లో తెలిస్తే మందలిస్తారనమే భయంతో తాను చేసిన పనిని కప్పిపుచ్చుకునేందుకు సరికొత్త నాటకానికి తెరతీసింది ఆమె. తనపై అత్యాచారం జరిగిందంటూ కట్టుకథను అల్లేసింది. అదే విషయా న్ని పోలీసులను చెప్పి.. వారిని కూడా బురిడీకొట్టించే ప్రయత్నం చేసింది. పోలీసులకు అనుమానం రాకుండా సక్సెస్‌ఫుల్‌గా తప్పుదోవ పట్టించింది. అయితే ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచార ఘటనను మాత్రం పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎలాగైనా నిందితుడిని పట్టుకోవాలని ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టారు. నిందితుడి కోసం తీవ్రంగా శ్రమించారు కూడా ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దాదాపు 250 సీసీ కెమెరాలను జల్లెడపట్టారు పోలీసులు.100 మందికిపైగా అనుమానితులను ప్రశ్నించారు. కానీ ఎక్కడా కూడా ఎలాంటి ఆధారం దొరకకపోవడంతో తీవ్ర గందరగోళంలో ఉండిపోయారు. చివరకు అనుమానం వచ్చిన పోలీసులు యువతిని తమదైన స్టైల్లో ప్రశ్నించగా అసలు నిజం బయటకు వచ్చింది. అసలు తనపై అత్యాచారం జరగలేదని రీల్స్ చేస్తూ ట్రైన్‌లో నుంచి కింద పడినట్లు పోలీసుల ఎదుట నిజం ఒప్పుకుంది యువతి. దీంతో పోలీసు లు యువతిని తీవ్రంగా మందలించినట్లు తెలిస్తోంది. ఇలాంటి ప్రయత్నాలు మరోసారి చేయొద్దని హెచ్చరించినట్లు సమాచారం.అయితే జరగని అత్యాచారాన్ని జరిగిందంటూ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించిన యువతిపై ఇదేం పని అంటూ ప్రతిఒక్కరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా అనంతపురం జిల్లాలోకు చెందిన ఓ యువతి స్విగ్గీలో పనిచేస్తూ మేడ్చల్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. మార్చి 22న సెల్‌ఫోర్ రిపేర్ కోసం సికింద్రాబాద్‌కు వచ్చిన యువతి తిరిగి రాత్రి సమయంలో తెల్లాపూర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఎక్కింది. ఇక్కడ కట్ చేస్తే.. అల్వాల్ స్టేషన్ సమీపంలో గాయాలతో ఉన్న యువతిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు అక్కడకు చేరుకుని యువతిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఏం జరిగి ందని పోలీసులు ప్రశ్నించగా.. ఎంఎంటీఎస్ రైలులలో ఒంటరిగా ఉన్న తనపై ఓ వ్యక్తి బలాత్కారం చేయబోయాడని దీంతో భయంతో కదులు తున్న రైలులో నుంచి బయటకు దూకినట్లు చెప్పుకొచ్చింది. యువతి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపటా రు. అనుమానితులను ప్రశ్నించారు కూడా.ఎన్నో సీసీ టీవీ ఫుటే జ్‌లు కూడా పరిశీలించారు.ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో చివరకు యువతిని ప్రశ్నించగా తనపై అత్యాచారం జరగలేదని రీల్స్ చేస్తూ కిందపడ్డాను అంటూ అసలు విషయాన్ని బయటపెట్టింది యువతి.

# తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

భారతదేశంలో ప్రతి ఒక్కరు సమానంగా స్వచ్ఛత వాతావరణంలో ఉండేలా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రచనయే నేటి భావితరాలకు అన్ని వర్గాలకు సమకూలంగా ఫలాలు అందేలా కృషి చేశారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం చివ్వెంల మండల పరిధిలోని మున్యా నాయక్ తండ గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన పీక్లా తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేధావులలో ఒకరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో డిగ్రీలు చదివి భారత దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలు నా కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఒక్క వర్గాలకు సమన్యాయం చేకూర్చేలా భారత రాజ్యాంగాన్ని లిఖించారని అన్నారు. ప్రపంచ దేశాలలో ముఖ్యమైన దేశాలను పర్యటించి ఆయా దేశాలలో ఉన్న రాజ్యాంగ ని చదివి వాటి నుండి గ్రహించి భారత దేశ రాజ్యాంగాన్ని దృఢమైన లిఖిత రాజ్యాంగంగా సంవత్సరలు పాటు కష్టపడి భారత రాజ్యాంగాన్ని లిఖించాలని అన్నారు.నేటి సమాజంలో యువత కష్టపడి భావి భవిష్యత్తులో అత్యున్నత పదవులు ఉద్యోగాలు పొందాలని అన్నారు.సమాజంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి పనులు వైపు సాగాలని కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే అన్ని సంక్షేమ పథకాలు అర్హత ఉన్న అన్ని కులాల వరకు అందించేలా ఆనాడే భారత రాజ్యాంగంలో రాసిపెట్టిన ప్రపంచ మేధావి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీర్తి ఏ భారతదేశానికి ఇంకా గొప్ప మహోన్నతునిగా ఎదిగేలా చేసిందని అన్నారు.



భారతదేశంలో ఉన్న 130 కోట్ల ప్రజలు అందరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశం రాష్ట్రంలో ఉండే వాటిని అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి దేశ జనాభా యే కుటుంబ సభ్యులుగా భావించి దేశం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగాన్ని,అంబేద్కర్ జీవిత కథనాన్ని చదువుకోవాలని కోరారు. భారత దేశంలోనే జనాభా ప్రతి ఒక్కరు కూడా ఎన్ని తరాలకు అయినా మరువలేని మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారులు కే శంకర్, లత, తహసిల్దార్ కృష్ణయ్య, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్, సామాజిక కార్యకర్త నరసింహారావు,మాజీ సర్పంచ్ బికారి, మాజీ ఎంపిటిసి సుశీల సాగర్, విగ్రహ దాత సురేష్,విద్యార్థి సేన నాయకులు,సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట ఆలయ కమిటీకి ఘనసన్మానం

**వేద న్యూస్, ఇల్లందకుంట:**



అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఇంగిలే రామారావు, ఆలయ పాలకవర్గాన్ని టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూపతి సంతోష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, పెద్ద సంతోష్, కండెం వంశీ, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వేద న్యూస్, శాయంపేట :**



శాయంపేట మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట, పత్తి పాక గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి అక్రమాలు చేయకూడదని, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకూడదని సూచించారు. ఒకవేళ అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు పండించిన వరి ధాన్యమునకు బోనస్ రూ.500 ఇస్తున్నాము , రైతులకు రుణమాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి



వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి:

అక్రమ రవాణా,డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలు, ఫ్లై ఓవర్స్, ముఖ్యమైన వాణిజ్య సముదాయాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. ప్రయాణికులతో మాట్లాడి భద్రతా చర్యల పట్ల పట్టణ సీఐ వీర రాఘవులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామని అన్నారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. శాంతిభద్రతల రక్షణలో ప్రజలు పోలీసులతో సహకరించాలి అని కోరారు. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశామన్నారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదదర్ధాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు చేయడం జరిగినదన్నారు.ఈ తనిఖీల్లో సీఐ వీర రాఘవులు, ఎస్సై ఆంజనేయులు, ఆర్ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జపాన్‌తో రూ. 10,500 కోట్ల ఒప్పందం

వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రైసింగ్ బృందం రూ.10,500 కోట్ల రూపాయల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రాష్ట్రానికి మరో రూ.10,500 కోట్ల భారీ పెట్టుబడిని సాధించిందని తెలిపారు.డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల్లో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ఎన్‌టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ,నెయిసా నెట్‌వర్క్స్ లు సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది అన్నారు. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది అన్నారు.ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుందని చెప్పారు. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ–ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది అన్నారు.ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారని పేర్కొన్నారు .ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. తెలంగాణలోని విద్యా



సంస్థలతో భాగస్వామ్యంతో ఈ క్యాంపస్ ఏఐ ప్రతిభను పెంపొందిస్తుందని తెలిపారు. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పెట్టుబడి ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో విధానంలో అనుమతులతో పాటు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ప్రతిభావంతులైన నిపుణులు ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపాయన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని పేర్కొన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్రముఖ సంస్థ 50కి పైగా దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఒకటిగా నిలుస్తుంది. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం రంగాలకు సేవలు అందిస్తుంది. నెయిసా నెట్‌వర్క్, ఏఐ–ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థగా, నిర్దిష్ట ఏఐ కంప్యూట్ సొల్యూషన్స్‌పై దృష్టి సారిస్తుంది. టోక్యోలో జరిగిన ఉన్నత జపాన్ ఉన్నత స్థాయి సమావేశంలో ఎన్ టి టి డేటా, నైయీసా నెట్వర్క్ ల నుంచి బోర్డు సభ్యుడు కట్స్ యామ, డైరెక్టర్ తడావోకి, నిసిమురా, ఇండియా టి టి గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక వాజ్పాయ్ నేసా సీఈవో ఎన్ టి టి గ్లోబల్ డేటా చైర్మన్ శరత్ సంఘి పాల్గొన్నారు.



## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన

**వేద న్యూస్, కోదాడ ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మునగాల మండలంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా మునగాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇంటి నిర్మాణాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే రూ.5 లక్షలతో పూర్తి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఐదు యూనిట్ల వరకు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి విడుదలవారీగా రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మునగాల తాసిల్దార్ ఆఫీస్ లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.



## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్) మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్ ఈనెల ఏప్రిల్ 21 వ తేదీన జరగబోయే ఉద్యమకారుల ప్లీనరీ కి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ప్లీనరి సమావేశానికి ఎంతమంది ఉద్యమ కారులం పోవుట గురించి చర్చించడం జరిగింది. ఉద్యమకారుల ప్లీనరీ సమావేశానికి శాయంపేట మండలం ఉద్యమకారులు తరలిరావాలని మండల అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గజ్జి శంకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడిశెట్టి గణేష్, శాయంపేట మండల గౌరవ అధ్యక్షులు పోలపెల్లి శ్రీనివాస రెడ్డి, బలిజే నరసింహా రాములు,గంట శ్యాంసుందర్ రెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్,మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు వనం దేవరాజ్, మండల నాయకులు ఎండి రఫీ, అడుప ప్రభాకర్, సముద్రాల లింగమూర్తి,కానుగుల నాగరాజ్, తుమ్మ ప్రభాకర్, దూదిపాల జోగి రెడ్డి, అరకిల వీరయ్య, కోలా ఆనందం, బాసని సాంబమూర్తి ,బత్తుల రాజేష్ ,కొడపాక సంజీవరావు, శంకర్ రెడ్డి, బొంతల నాగరాజు, శాయంపేట టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్, దామర కొండ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాసా కాంటెస్ట్ లో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థులు

**వేద న్యూస్, హనుమకొండ :**

నాసా కాంటెస్ట్‌లో అశోక వనం ప్రాజెక్ట్ (ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ రిజల్ట్స్ 2025) జాతీయ స్థాయిలో నిర్వహిం చినటువంటి పోటీలలో హనుమకొండ శ్రీ చైతన్య సి.బి.ఎస్.ఇ స్కూల్ విద్యార్థులకి జాతీయలో స్థాయి లో ప్రథమ బహుమతి లభించింది. ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ లో జాతీయ స్థాయి లో ప్రథమ బహుమతిని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాగే అన్ని రంగాలలో రాణించి పాఠశాల యాజమా న్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. అకాడమిక్ డీన్ బైరు శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ నాసా ఆధ్వర్యం లో ఎన్ ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు స్పేస్ హోటల్ అనే అంశం పైన చేసిన అశోక వనం అనే ప్రాజెక్ట్ ప్రథమ బహుమతిగా జాతీయ స్థాయిలో ఎంపిక కావడం గర్వంగా ఉందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం చేతన్, ఏజిఎం పి.రాజేశ్వర్ రెడ్డి, శివ కోటేశ్వరరావు,నాసా ఇంచార్జ్ పి.శశి కుమార్,ఉపాధ్యాయలు,తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

- GRAPHICS
- ADVERTISEMENTS
- ALL NEWS PAPER ADVERTISEMENTS
- SMALL PAPER WORKS
- MAGAZINES
- SOCIAL MEDIA GREETINGS
- BROUCHERS

MEDIA WORKS

# భారతీయ కళా సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**

భారతీయ కళా సాంస్కృతి సాంప్రదాయాలను నేటి తరం పరిరక్షించాలని సంఖ్యాశాస్త్ర నిపుణులు సరస్వతీ ఉపాసకులు దైవశర్మ అన్నారు. జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ నేతృత్వంలో లయన్ కే వెంకటరమణారావు కళా వైభవ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఈవెంట్స్ ఏబీసీ ఫౌండేషన్ నేతృత్వంలో అద్భుతంగా జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ రమణారావు ఇచ్చే అవార్డులు చిన్న అవార్డు నుండి జాతీయ అవార్డు స్థాయికి చేరాలని కోరుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ చకిలం అసోసియేట్స్ ఎండి చకిలం సుధాకర్ రావు మాట్లాడుతూ వాస్తు నా వాస్తవమని అన్నారు. నాట్య గురువులు నటరాజ డాన్స్ అకాడమీ స్కూల్ మేడిపల్లి కి చెందిన అనిత కిరణ్ కుంభం, ముద్ర డాన్స్ స్టూడియో విజయవాడకు చెందిన ప్రియా, కొండపల్లి నవ్య తదితరులు పాల్గొన్నారు.



**అలరించిన కూచిపూడి నృత్యాలు**

ఉప్పల్ మేడిపల్లి లోని నటరాజ డాన్స్ స్కూల్ విద్యార్థులు నాట్య గురువు అనిత కిరణ్ కుంభం నేతృ త్వంలో చేసిన డాన్సులు అలరించాయి. ఆనంద గణపతి అశ్లేశ, వర్షిత, సిరి కీర్తన, శ్రేష్ఠా రెడ్డి, తనిరిక, అలంక్రిత, అనన్య, రంగని కళ్యాణం అనే కీర్తనలో విద్యార్థులు అద్భుతంగా దివిజ, ప్రణతి, శర్మిత వేదాక్షరి రెడ్డి ,హారిత ప్రవీణ్, మృదుల వాణి నర్తించగా జ్వతి స్వరంలో గీతా తరుణి, వేక్షిత, దీక్షిత, మామిడాల సాయి ప్రశక్తి, జాహ్నవి, సాయి శ్రీనిధి అభినయించారు. వక్రతుండా అనే అంశంలో అక్షర సాత్విక పూజ్య,మోక్ష, ప్రహర్ష, శ్రీకృతి, శబ్దం అనే అంశంలో తాక్ష్వి,సాత్విక రెడ్డీ,ఆరాధ్య,రుత్విక సాయి,గౌరిక,జ్ఞానసిరి అలరించగా వచ్చెనమ్మ గోదాదేవి లో తన్విక,సాయిశ్రుతిక,శరణ్య,యశస్విని కార్తీకేయ, అక్షర, హాశ్రిత మరియు కాల భైరవ అష్టకంలో హన్షిత, యశశ్రీ, ఊహానా, జాన్విక, అక్షర, మనస్వి విద్యార్థులు నటరాజ డాన్స్ పాఠశాల మేడిపల్లి నుండి చాతుర్యాన్ని ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు.

**మామిడాల సాయి ప్రశస్థకి ప్రత్యేక ప్రశంసలు**

పిట్ట కొంచెం కూతగనం అనేందుకు ఘనం అనేందుకు జర్నలిస్టు అక్కినేపల్లి పురుషోత్తమరావు మనవరాలు మామిడాల శ్రీకాంత్ – భవ్య కూతురు ప్రశస్థి చేసిన గురు బ్రహ్మ గురు విష్ణు ప్రేక్షకుల మన్ననలు అందుకోవడమే కాక గురువు అనితకిరణ్ కి అభినందన వర్షాలు కురిపించారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతినగర్:**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్య తిరేక విధానాలను ఉపసంహ రించుకోవాలని మే20వ తేదిన జరిగే దేశ వ్యాప్త సా ర్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని జాతీయ, రాష్ట్రకార్మిక సంఘాలు,స్వతంత్ర్య ఫెడరేషన్లు,అసోసియేషన్ నాయకులు పిలుపినిచ్చారు.శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ టౌన్ షిప్‌లోని ఐఎఫ్టీయూసి యూనియన్ ఆఫీసులో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మట్లాడారు. కార్మికులు తమ రక్తంను చిందించి సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 లేబరు కోడ్ లుగా మార్చి కార్మికులు ఉనికి నిప్రశ్నర్థకంలో పడేసేందుకు కార్యరూపణలను రూపొందిస్తుందన్నారు. భారత రాజ్యాంగం సంఘటిత, అసంఘటిత కార్మికులకు, యూనియన్లకు కల్పించిన ప్రాథమిక హక్కులకు ఈ లేబరు కోడ్ ల వల్ల ప్రమాదం వాటిల్లే ముప్పుందన్నారు.8గంటల పని దినాలను 12 గంటలు అమలు చేసేందుకు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినేస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కును నిర్వీర్యం చేసేందుకు ఈ 4కోడ్ లు ఉపయేగపడతాయన్నారు.కార్మికులకంటే యాజమాన్యాలకే ఎక్కువ మేలు జరిగేల చట్టాలను రూపొందించే కేంద్ర ప్రభుత్వం కు తగ్గిన బుద్ది చేప్పి కార్మికుల ఐక్యతను దేశవ్యాప్తంగా చాటి చెప్పాలన్నారు.ఇప్పటికైన సంఘటిత,అసంఘటిత యూనియన్ నాయకులు ఐక్యకంగా మే20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి పాత కార్మిక చట్టాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ట్రేడ్ యూనియన్ నాయకులు ఐఎఫ్టీయూసి నాయకులు బాబర్ సలీం పాష,వేముల కృష్ణయ్య,భూమళ్ల చందర్,ఏఐటియుసి నాయకులు కదారి సునిల్,ఆర్ లక్ష్మణ్,ఐఎఫ్ టీయూ నాయకులు విశ్వనాథ్, నరేష్,చిలుక శంకర్,సిఐటియూ నాయకులు ముత్యాం రావు,గీట్ల లక్ష్మా రెడ్డి,నాంసాని శంకర్ ,టియుసిఐ నాయకులు తోకల రమేష్,వైకుంతం, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సమావేశం

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

బ్రాహ్మణ సమాజంలో ప్రతి సంఘాన్ని అక్కున చేర్చుకుంటూ తెలంగాణ వ్యాప్తంగా బ్రాహ్మణ జాతిని జాగృతం చేస్తున్న తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన వరంగల్ లోని “వి” కన్వెన్షన్ వద్దిరాజు కాంప్లెక్స్ పోచమ్మ మైదానంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రాంప్రసాద్ రావు తెలిపారు. శుక్రవారం నాడు హైదరాబాదులో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర నూతన అధ్యక్షులు మోతుకూరు రామేశ్వర రావు (నోకియా రాము)కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమానికి గౌరవ అతిథులుగా రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమన్వయకర్త బసవరాజు శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ ముదిరాజు గణేష్, భద్రకాళి దేవాలయ వంశపారంపర్య ధర్మకర్త బండారు శేషగిరిరావు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గౌరవ అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, ఆత్మీయ అతిథులుగా భీమవరం బ్రాహ్మణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరు మనోహర్రావు, గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చకిలం సుధాకర్ రావు, కరణం నియోగ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దెందుకూరు సురేష్ రావు, ఆరాధ్య సంఘం అధ్యక్షులు ముదిగొండ విశ్వనాథం, ప్రత్యేక ఆహ్వానితులుగా వల్లూరు పవన్ శర్మ, ఈఎల్ ఎన్ రావు సభాధ్యక్షులుగా బండారు రాంప్రసాద్ రావు, వ్యవహరిస్తారని సభా కార్యక్రమానికి తెలంగాణ కరణం వియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి బక్షీ శ్రీధర్ రావు స్వాగతం పలుకుతారని గుల్లపల్లి జయప్రసాద్ కార్యక్రమ సమావేశం చేస్తారని ఈ కార్యక్రమంలో ఏ వి ఎల్ నరసింహారావు (సింహం పంతులు) వేద ఆశీర్వచనం కులకర్ణి వెంకట్రావు శర్మ గంటా పవన్ శర్మ చేస్తారని బండారు రాంప్రసాదరావు తెలిపారు.

## గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

- **ముడావత్ పుట్టంగండి శ్రీనివాస్ నాయక్**

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గం గిరిజనుల అభ్యున్నతి కొరకు కృషి చేయాలని నంగారాభేరీ లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ముడావత్ పుట్టంగండి శ్రీనివాస్ నాయక్ కోరారు. శుక్రవారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా ఆయన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ అధ్యక్షులుగా పుట్టంగండి శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోతు శంకర్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాలు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రమావత్ చిరంజీవి జాతీయ సమన్వయకర్తగా ధరావత్ గణేష్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా రంజిత్ నాయక్, రాష్ట్రకమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా పూర్ సింగ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంతోష్ నాయక్, సుధీర్ నాయక్, ప్రధాన కార్యదర్శులుగా సైదా నాయక్ జై వెంకటేష్ కొడకండ్ల శ్రీను నాయక్, రాష్ట్ర కన్వీనర్ గారు రాజు నాయక్, కో కన్వీనర్ గా పరశురాం నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాజు నాయక్,గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జిగా పాశ్య సీతారాం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పున్ని భారతి, ప్రధాన కార్యదర్శిగా అనితా, దేవి బాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అచ్చి భాయి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.



## మంత్రి, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడి చేస్తాం..

- **జర్నలిస్టులకు తక్షణమే ఇండ్లు ఇవ్వాలి**
- **బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎర్రగోళ్ల భరత్**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ తూర్పు జర్నలిస్టులకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో ఐదవ రోజుకు చేరుకున్న నిరహార దీక్ష.. ఈ దీక్ష శిబిరాన్ని శుక్రవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎర్రగోళ్ల భరత్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇండ్లను తక్షణమే నిరుపేద జర్నలిస్టులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రి, కలెక్టర్ ఇల్లును కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చేవరకు తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో సీఎం సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ది దారులకు 15 మందికి 6 లక్షల 88, 000 వేల రూపాయల సి.ఎం. ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, షఫీ వుల్లా, సూదిని సత్యనారాయణ రెడ్డి, బంటు చుక్కయ్య గౌడ్, వల్లాసు దేవేందర్, ఫారుక్కు తదితర నాయకులు పాల్గొన్నారు.






## సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**వేద న్యూస్, వేలేరు**

విద్యార్థులు ప్రతి అంశంలో సృజనాత్మకతను పెంపొం దించుకోవాల్సిన అవసరం ఉందని ఎన్ఐటి ప్రొఫెసర్, జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆచార్య కె.లక్ష్మారెడ్డి అభిప్రాయ పడ్డారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలేరు మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో సృజనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడు తూ విద్యార్థులు ప్రశ్నించే ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్, జేవీవీ జిల్లా కార్యదర్శి రామంచ బిక్షపతి, జిల్లా నాయకులు సురేష్, దయాకర్, కుమార్ స్వామి, రాధాకృష్ణ, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073